క్లుప్తంగా

వరద బాధితులకు ఆహారం, వాటర్ ప్యాకెట్స్



ఎంపీడీఓ కార్యాలయంలో ఆహారపొట్లాలను సిద్ధం చేయించిన ఎంపీడీఓ శ్రీలత

దెందులూరు: వరద బాధితుల కోసం దెందులూరు మండలం నుంచి గురువారం మధ్యాహ్నం రెండు లారీల్లో ఆహార పొట్లాలు, వాటర్ ప్యాకెట్లను విజయవాడ తరలించారు. ఇందుకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నిత్యావసర సరుకులను అందించగా, ప్యాకింగ్‌కు డ్వాక్రా సంఘాల మహిళలు, ఎంపీడీఓ వి.శ్రీలత, నాయకులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లుబాబు), మోత్కూరు నాని, డాక్టర్ మధు తదతరులు సహకరించారు.

వైఎస్సార్ సీపీ నేత సాయం



నాయుడుగూడెం స్వగృహ ఫుడ్స్ యజమాని కట్నేని తులసీరామ్

పెదపాడు : వరద బాధితులకు వైఎస్సార్ సీపీ నాయకుడు, స్వగృహ ఫుడ్స్ యజమాని కట్నేని తులసీరామ్, నాగరాణి దంపతులు విజయవాడలో ఆహార పొట్లాలను అందించారు. తన వంతు సహాయం అందించాలనే ఉద్దేశంతోనే 450 ఆహార పొట్లాలు, బిస్కట్ ప్యాకెట్లు, నీరు అందించామని ఆయన చెప్పారు. దాతలు నేరుగా బాధితుల వద్దకెళ్లి సాయం అందించాలని సూచించారు.

ఘంటా ప్రసాద్ రాజీనామా

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ ఏలూరు జిల్లా అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు తన పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు పార్టీ అధినేతకు పంపిన లేఖను గురువారం పత్రికలకు విడుదల చేశారు. వ్యక్తిగత కారణాల రీత్యా ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నారు. తన సేవలను గుర్తించి తన భార్యకు జెడ్పీటీసీగా పోటీచేసే అవకాశం కల్పించి, ఆ తర్వాత జెడ్పీ చైర్‌పర్సన్‌గా అవకాశం కల్పించడంపై కృతజ్ఞతలు తెలిపారు.

కొల్లేరు రోడ్డుపై రాకపోకలు బంద్

ఏలూరు రూరల్ : కొల్లేరు గ్రామాలకు రాకపోకలు గురువారం పూర్తిగా నిలిచిపోయాయి. గుడివాకలంక ప్రధాన రోడ్డుపై వరదనీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. కొనిచోట్ల రెండు నుంచి 4 అడుగుల ఎత్తులో నీరు రోడ్డు పై నుంచి వేగంగా ప్రవహిస్తోంది. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా మాదవపురం సమీపంలో పోలీసు, రెవెన్యూ అధికారులు పహార కాస్తూ కార్లు, లారీలు, ద్విచక్ర వాహనాలను నిలిపేస్తున్నారు. ఈ చర్యతో కొల్లేరు గ్రామాల ప్రజలకు ఏలూరు నగరంతో సంబంధం తెగినట్టింది. వరదనీటితో ఇప్పటికే కొల్లేరు గ్రామాల చుట్టూ వరదనీరు ప్రవహిస్తోంది. వరద మరింత ఉధృతమైతే సరస్సులోనికి నీటి ప్రవాహం పెరిగి గుడివాకలంక, కొక్కిరాయిలంక, ప్రత్తికోళ్లలంక, పైడచింతపాడు గ్రామాల్లో డ్రెయిన్లు, లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి వరదనీరు ప్రవేశిస్తుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రాతి వేళల్లో నిద్రపోకుండా బిక్కు బిక్కుమంటూ కాలం వెళ్ల దీస్తున్నారు.

ఉత్తమ గురువులకు సత్కారం



ఏలూరు జెడ్పీ కార్యాలయంలో గురుపూజోత్సవం సందర్భంగా ఓ ఉపాధ్యాయుడికి పీఎఫ్ బ్యాలెన్స్ షీట్‌ను అందజేస్తున్న కలెక్టర్ వెట్రిసెల్వి

సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఏలూరు జెడ్పీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను అధికారులు ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. - ఏలూరు (ఆర్‌ఆర్‌పేట)



ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్వీకరిస్తున్న ప్రధానోపాధ్యాయులు కె.సోమసుందర్, ఎస్‌కే నాగూర్‌మీరా సాహెబ్, గుజ్జు నాగసుధ, గొల్లపల్లి రామారావు, టి.ప్రభాకరరావు, బండి వెంకటేశ్వరరావు, సీహెచ్ జయరాజు, ఎన్.వెంకటరత్నం, టి.వరలక్ష్మి, జీఎస్‌వీఎస్ కృష్ణారావు



కె.వెంకటేశ్వరరావు, పి.వెంకటరమణ, సీహెచ్ సాల్మన్‌రాజు, రాయపూడి వెంకటరమణ, వి.రామోజీరావు, కె.పరమానందం, పి.బేబిసారమ్మ, సీహెచ్ పిచ్చోడు, వహీదా బేగం, కె.మంజుల



అత్యధిక విద్యార్థులను చేర్చుకున్న పాఠశాలల హెచ్‌ఎంలు కేపీడీటీ హైస్కూల్ హెచ్‌ఎం, ఏలూరు, గరల్స్ జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం, కామవరపుకోట, గరల్స్ జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం, ఆగిరిపల్లి

నూరుశాతం హాజరు: టి.మురళీమోహనరావు, గంగన్నగూడెం

సైన్స్ ప్రదర్శనలో ప్రతిభ: ఎం.రామకృష్ణ, కోరుకొల్లు హైస్కూల్



టెన్త్‌లో అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించిన పాఠశాలల హెచ్‌ఎంలు ఏపీఆర్‌జీహెచ్‌ఎస్ ప్రిన్సిపాల్, నాగిరెడ్డిగూడెం.. ఏపీరెసిడెన్సీ గరల్స్ హైస్కూల్ ప్రిన్సిపాల్, ముసునూరు.. ఏపీఆర్ బాయ్స్‌స్కూల్ ప్రిన్సిపాల్, అప్పలరాజుగూడెం.. కేజీబీవీ ప్రిన్సిపాల్, వేలేరుపాడు.. జెడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు, వీరమ్మకుంట.. జీటీడబ్ల్యూ హెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు, లంకలపల్లి

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

గణపవరం: గర్భిణులు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకుంటేనే తల్లి ఆరోగ్యంతో పాటు ఆరోగ్యవంతమైన శిశువుకు జన్మనిచ్చే అవకాశం ఉందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దుర్గాభవాని అన్నారు. గురువారం మండలంలోని పిప్పర అంగన్‌వాడీ కేంద్రంలో జాతీయ పౌష్టికాహార వారోత్సవాలలో భాగంగా గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు క్రమంతప్పకుండా ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్లి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ ఈఓ వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



పిప్పరలో పౌష్టికాహారం ఆవశ్యకతను వివరిస్తున్న దృశ్యం

భీమడోలులో..

భీమడోలు: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యవంతులవుతారని ఐసీడీఎస్ పూళ్ల సూపర్‌వైజర్ నూర్జహాన్ అన్నారు. అంబర్‌పేట అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గురువారం పోషకాహార మాసోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కిషోర బాలికలు, గర్భిణులు, బాలింతలు, మహిళలకు వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో ఎనిమిది రకాల అంశాలతో వివిధ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ సిబ్బంది, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌సీసీ శిక్షణకు విద్యార్థుల ఎంపిక



పాలసానిపల్లిలో ఎన్‌సీసీ శిక్షణకు ఎంపికైన విద్యార్థులతో ఎన్‌సీసీ అధికారులు

భీమడోలు: మండలంలోని పాలసానిపల్లి గీతాంజలి జూనియర్, డిగ్రీ కళాశాలలో గురువారం 2024–25 విద్యాసంవత్సరానికి గానూ ఎన్‌సీసీ శిక్షణకు విద్యార్థులను ఎంపిక చేశారు. ఏలూరు జిల్లాలోని ఎన్‌సీసీ అధికారుల బృందం కళాశాలలకు వచ్చి నిబంధనల మేరకు విద్యార్థులకు పరీక్షలు చేసి దేహ దారుఢ్యం ఉన్న విద్యార్థులను ఎంపిక చేశారు. పరుగు పందెం, ఎత్తు, బరువు, రాత పరీక్షల ఆధారంగా ప్రతిభ చూపిన వారిని ఎంపిక చేసుకున్నారు. కళాశాలలో 95 మంది ఈ పరీక్షలకు హాజరు కాగా వారిలో 36 మంది ఉత్తీర్ణులయ్యారు. వారికి వారం రోజుల పాటు క్యాంపు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ మెంటర్ సింగ్ సుబేదార్, హవాల్దార్ పాంచ్‌పాల్, అసోసియేట్ అధికారి ఎం.గౌతమ్‌కుమార్, ప్రిన్సిపల్ ఆర్.సత్యనారాయణ, ఎం.ఉదయ్‌కిరణ్ పాల్గొన్నారు.

మానవతావాదులంతా ముందుకు రావాలి

భీమడోలు: విజయవాడ బాధితుల ఆదుకునేందుకు మానవతావాదులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. భీమడోలు జనసేన మండల పార్టీ అధ్యక్షుడు ప్రత్తి మదన్ ఆర్థిక సాయంతో విజయవాడకు గురువారం పండ్లు, బిస్కెట్లు, వాటర్ బాటిల్స్‌ను భీమడోలు నుంచి ఓ వాహనంలో తరలించారు. ఈ వాహనాన్ని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు జెండా ఊపి ప్రారంభించారు.



ఆహార పదార్థాలు తరలిస్తున్న వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు

వరద బాధితులకు పులిహోర పంపిణీ

ఉంగుటూరు: విజయవాడ వరద బాధితుల కోసం ఏపీ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో కై కరం తూర్పువీధిలో రైతులు కౌలు రైతులు, కుటుంబాల నుంచి విరాళాలు సేకరించి పులిహోర ప్యాకెట్లు తయారుచేశారు. గురువారం వాటిని విజయవాడకు ప్రత్యేక వాహనంలో తీసుకువెళ్లారు. సుమారు 2 వేల మందికి సరిపడా పులిహోర ప్యాకెట్లును వాహనం ద్వారా విజయవాడకు తరలించారు. ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసరావు, చిత్తా వెంకటేశ్వరరావు, అల్లు గోవిందు, కోడేటి శ్రీనివాసరావు, కె.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి



రాధాకృష్ణన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): అన్ ఎయిడెడ్ అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని స్థానిక అశోక్ నగర్ ఎస్‌పీడీబీటీ అన్ ఎయిడెడ్ అధ్యాపకులు డిమాండ్ చేశారు. గురువారం గురుపూజోత్సవం సందర్భంగా ఎస్‌పీడీబీటీ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటం సాక్షిగా నిరసన వ్యక్తం చేశారు. మూడు దశాబ్దాల నుంచి మన ప్రభుత్వాలు ఎయిడెడ్ వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేసి నిర్వీర్యం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని జీతాలతో దుర్భరమైన జీవితాలని అనుభవిస్తున్నామని, ప్రభుత్వాలు లేదా విద్యాశాఖ అధికారులు తమను పట్టించుకోవడం లేదని వాపోయారు. అన్ ఎయిడెడ్ అధ్యాపకుల సర్వీసును క్రమబద్ధీకరించి, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, మినిమం టైం స్కేల్‌ను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అన్‌ఎయిడెడ్ లెక్చరర్లు టి.ప్రేమ్ కుమార్, డి.రమేష్, ఎ.జయశంకర్, డి.అంబేడ్కర్, డి.నాని బాబు, ఎన్ సుబ్బారావు, బి.లక్ష్మీ కుమారి పాల్గొన్నారు.

సమాజ స్థాపనలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

భీమడోలు: ఉత్తమ సమాజ స్థాపనలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పలువురు వక్తలు అన్నారు. భీమడోలు మండల మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో భారత రత్న, మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ 136వ జయంతి పురస్కరించుకుని గురువారం ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో టీచర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భీమడోలు మండల మానవత స్వచ్ఛంద సేవా సంస్థ భవనంలో ఉత్తమ టీచర్లుగా సుల్తానా ఆహ్మద్, గారపాటి కనక దుర్గ సునీత, భువనేశ్వరరావు, బాబూరత్నం, జయశ్రీ, యలమర్తి రవీంద్రకుమార్, పోలిశెట్టి సత్యేంద్రలు దుశ్శాలువాలతో సత్కరించి వారికి జ్ఞాపికలను అందించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు, ఎంపీడీఓ సీహెచ్ పద్మావతి, మండే సుధాకర్, మానవత ప్రతినిధులు రామిశెట్టి గంగాధరరావు, పంచకర్ల సత్యనారాయణ పాల్గొన్నారు. అలాగే గుండుగొలను నెం.1 ప్రాథమిక పాఠశాలలోని హెచ్‌ఎం పాశం పాండురంగారావు, టీచర్లు ఆనంద్‌బాబు తదితరులను యూనియన్ బ్యాంకు అధికారులు ఘనంగా సత్కరించారు. దుద్దేపూడి పంచాయతీ శివారు అన్నేవారిగూడెం యూపీ పాఠశాలలో హెచ్‌ఎం షేక్ మస్తాన్ ఆధ్వర్యంలో సీనియర్ ఉపాధ్యాయుని విజయకుమారిని ఘనంగా సత్కరించారు. భీమడోలు శాఖా గ్రంథాలయంలో గ్రంథపాలకుడు కె.శ్రీనివాస్ గురుపూజోత్సవాన్ని నిర్వహించారు. భీమడోలు మాంటిస్సోరి విద్యా సంస్థల చైర్మన్ కె.ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజోత్సవంలో తహసీల్దార్ బి.రమాదేవి ఉపాధ్యాయులను సత్కరించారు.

ఉంగుటూరులో....

ఉంగుటూరు: డా.సర్వేపల్లి రాధాకృష్ణ జీవితం ఉపాధ్యాయ లోకానికి ఆదర్శమని ఉంగుటూరు తహసీల్దార్ బొడ్డేపల్లి ప్రసాద్ అన్నారు. గురువారం ఉంగుటూరు నెం–1 ఎంపీయూపీ పాఠశాలలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో బొడ్డేపల్లి హాజరై రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. హెచ్‌ఎం సిరిమామిళ్ల పెద్దిరాజు ఇటీవల పాఠశాల నుంచి బదిలీ అయిన జి.రామ్‌గోపాల్‌రావును, జె.సురేష్‌ను సత్కరించారు. అలాగే నారాయణపురం డిగ్రీ కళాశాలలో జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టీకే విశ్వేశ్వరరావును అధ్యాపకులు శాలువాకప్పి సత్కరించారు. ఉంగుటూరు శాఖ గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రాధాకృష్ణన్ చిత్రపటానికి ఆయుర్వేద ఆసుపత్రి డాక్టర్ శిరీష, టి.బీమేశ్వరరావు, గ్రంథపాలకుడు గంగాధర్ నివాళులర్పించారు. ఉప్పాకపాడు పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయుడు నక్కసుధాకర్‌ను, యూటీఎఫ్ ఆధ్వర్యంలో బాదంపూడి నెంబర్ వన్ పాఠశాలలో తోట మూర్తి రాజును సత్కరించారు.

నిడమర్రులో..

నిడమర్రు: మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గురువారం గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పెదనింద్రకొలను జెడ్పీ స్కూల్లో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ముందుగా విద్యార్థులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. పత్తేపురం మూర్తిరాజు జెడ్పీ స్కూల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులందరినీ ఆ గ్రామ పెద్దలు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రుద్రరాజు కొండయ్య, పత్సమట్ల లక్ష్మీపతిరాజు, పత్సమట్ల సత్తిరాజు, హెచ్‌ఎం పీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



దెందులూరు : వివిధ వేషధారణల్లో గంగన్నగూడెం చిన్నారులు



దెందులూరు : వ్యాయామ కళాశాలలో ప్రిన్సిపాల్ నతానియేలును సన్మానిస్తున్న విద్యార్థులు



ఉంగుటూరు: ఉపాధ్యాయుడిని సత్కరిస్తున్న దృశ్యం



భీమడోలు : మానవత భవనంలో ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యం



నిడమర్రు : పత్తేపురం జెడ్పీస్కూల్లో ఉపాధ్యాయులను సత్కరిస్తున్న గ్రామ పెద్దలు

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

దెందులూరు: ఉపాధ్యాయ దినోత్సవాన్ని మండలంలో ఘనంగా నిర్వహించారు. గోపన్నపాలెం వ్యాయామ కళాశాలలో వ్యాయామ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మోర్ల సుబ్బారావు, రిటైర్డ్ తెలుగు ఉపాధ్యాయులు ప్రభాకరరావు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ప్రిన్సిపాల్ నత్తానియేలును సత్కరించారు. గంగన్నగూడెం సాయి హైస్కూల్లో హెచ్‌ఎం, కరస్పాండెంట్ బోయపాటి సాయి ఆధ్వర్యంలో వివిధ వృత్తులను ప్రతిబింబించేలా విద్యార్థులు వేషధారణ, ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. దెందులూరు నర్సింగ్ కళాశాలలో కరస్పాండెంట్ సుగ్గిశెట్టి నూకరాజు ఆధ్వర్యంలో పలువురు అధ్యాపకులను సత్కరించారు. కొవ్వలి పాఠశాలలో హెచ్‌ఎం శర్మ, దెందులూరులో హెచ్‌ఎం రామశర్మ, గోపన్నపాలెం పాఠశాలలో హెచ్‌ఎం ఎం.మనోహర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు.

ఎంఈఓల సత్కారం

జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత టి.మురళీమోహనరావును ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓలు ఏవీఎస్‌వీ ప్రసాద్, కె.అన్నమ్మ సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

IndusInd Bank - CFD
COMMERCIAL VEHICLES FOR SALE
ASHOK LEYLAND LTD 1215/45 H
FBL 2023 MODEL AP39 UN 8449
Engine No : NPEZ425965
Chassis No : MB1AUPCC5PENK0515
Cell: 99594 43943
Door No: 15/42, Park Road,
GUDIVADA.

చవితి ఉత్సవాలకు ముమ్మర ఏర్పాట్లు



అమ్మకానికి సిద్ధంగా ఉన్న వినాయక విగ్రహాలు

దెందులూరు: మండలంలో గ్రామగ్రామానా వినాయక చవితి ఉత్సవాలకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామాల్లోని వినాయక ఆలయాలను సర్వాంగ సుందరంగా ముస్తాబువుతున్నాయి. చవితి ఉత్సవాల నిర్వహణకు మండపాలను సిద్ధం చేస్తున్నారు. మండల కేంద్రం దెందులూరులో వివిధ రూపాల్లో తయారుచేసిన స్వామివారి విగ్రహాలను విక్రయిస్తున్నారు.

మట్టి ప్రతిమలతో పర్యావరణ పరిరక్షణ



మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న సప్తనిధి బ్యాంకు సిబ్బంది

గణపవరం: పర్యావరణానికి ఎలాంటి నష్టం కలిగించని మట్టి వినాయక ప్రతిమలను ఉపయోగించాలని పలువురు వక్తలు అన్నారు. గురువారం గణపవరంలోని సప్తనిధి బ్యాంకు ఆధ్వర్యంలో ప్రజలకు మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బ్యాంకు సీఈఓ కొల్లి స్వామి నాయుడు, బీఎం పి.రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
దెందులూరు, ఉంగుటూరు
99122 20559
90102 23729
Office mail : tpgadvt@gmail.com

సాక్షి క్లాసిఫైడ్స్

Education
■ B.P.T, B.Sc. MLT, DMLT, Med. Imaging, Anaesthesia, DRGA (RADIOGRAPHY), Cardio, Dialysis - Eligi : Inter Bi.P.C / Voc. MLT / DMLT / Any group. MGT Quota Seats - ASIAN - VJA. Ph : 76800 65835 [V- 2679]

Services
■ ఫింగో ఎంటర్‌ప్రైజెస్ అన్ని రకాల వ్యాపార ప్రాజెక్ట్‌లను అందిస్తుంది వ్యక్తిగత, వ్యవసాయ, విద్య DMA స్వాగతం, జీతం+కమీషన్, ✆ 9266809540. [T-278]

Wanted
■ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు ఇంటి / వంట పనికి వర్కర్స్/నర్సులు కావలెను.ఫ్రీవసతి+భోజనం .జీతం 20K.ఫోన్: 8977639662, 8977639663 [H-796273]
■ కన్సల్టెన్సీ కాదుVIPఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15-40 వేలు, ఫ్రీ రూమ్+భోజనం.HYD. 8317512135. [HA-98358]
■ Wanted Male and Female work for MNC company Qul:10th to degree, Sal: 15k to 25k. cont: 9030612463 (work from home facility is available) [G-9026]

సినిమా వార్తల కోసం లాగ్ఆన్ అవ్వండి
www.sakshi.com

గమనిక
సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.